సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు ఆర్థిక భరోసా



లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులతో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తదితరులు

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్‌కాలనీ: కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందడానికి సీఎంఆర్‌ఎఫ్ పథకం పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా.. రూ. 24.60 లక్షల విలువ గల చెక్కులను గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా క్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల పక్షపాతి అని అన్నారు. ఆర్థిక సాయాన్ని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని త్వరలో కలిసి వినతిపత్రం అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, అక్తర్, శ్రీనివాస్, పోతుల రాజేందర్, కాశీనాథ్ యాదవ్, ఎండీ ఇబ్రహీం, అష్రాఫ్, అనిల్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ పంతులు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో పాల్గొన్న మాధవరం కాంతారావు తదితరులు

కూకట్‌పల్లి: పార్టీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తోందని బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. గురువారం బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వివేక్‌నగర్ బస్తీలో నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదులో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదు ఉత్సవంలా జరుగుతుందన్నారు. అసెంబ్లీ స్థాయిలో ఇప్పటికే 50 వేల పై చిలుకు సభ్యత్వాలు పూర్తి చేశామని తెలిపారు. కార్యక్రమంలో భగవంత్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, రాము, గోపి, అనిల్, సంతోష్, సూరిబాబు, ప్రేమ్‌కుమార్, సాయి, చందు, లహరి తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీకాలనీ రమ్యాగ్రౌండ్‌లో చెత్తా చెదారం లేకుండా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుడు శివ చౌదరి అన్నారురు. మూసాపేట సర్కిల్ పారిశుధ్య విభాగం అధికారులతో కలిసి గురువారం రమ్యాగ్రౌండ్‌ను పరిశీలించారు. చెత్తా, చెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రౌండ్ పర్యవేక్షణ, నిర్వహణ బాధ్యతను స్పోర్ట్స్ విభాగం అధికారులు విస్మరించడంతో చెత్తాచెదారం పేరుకుపోయిందన్నారు. ఫిర్యాదుతో అధికారులు స్పందించారన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ విభాగం అధికారి ఆనంద్, పారిశుధ్య విభాగం అధికారి డాక్టర్ కార్తీక్, ఎస్‌ఆర్‌పి శ్రీనివాస్ పాల్గొన్నారు.



చెత్తా చెదారాన్ని శుభ్రం చేయిస్తున్న నాయకుడు

స్వదేశీ హస్తకళల ఎగ్జిబిషన్ ప్రారంభం

ఆల్విన్‌కాలనీ: స్వదేశీ హస్తకళల ఉత్పత్తుల ఎగ్జిబిషన్ ఎంతగానో వినియోగదారులను ఆకట్టుకుంటున్నది. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని తులసినగర్‌లో స్వదేశీ సేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వదేశీ హస్తకళల ఉత్పత్తుల ఎగ్జిబిషన్‌ను గురువారం ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో ఆధునిక ఫ్యాషన్‌తో కూడిన వస్త్రాలు, చేతి వృత్తుల కళాఖండాలు, వన్‌గ్రామ్ గోల్డ్, జమ్మూ, కాశ్మీర్ ఎంబ్రాయిడరీ, ధర్మవరం, వెంకటగిరి, గద్వాల, పోచంపల్లి పట్టు చీరలు, కలంకారి వస్త్రాలు, కొండపల్లి బొమ్మలు, కుండలు, హర్యానా బెడ్‌షీట్‌లు, కుషన్ కవర్లు, కుర్తాస్, పెయింటింగ్ హ్యాండీ క్రాఫ్ట్‌లను డిస్కౌంట్ సేల్స్‌తో అందిస్తున్నామని నిర్వాహకులు ప్రదీప్ తెలిపారు. తినుబండారాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పరిసర ప్రాంత వాసులు స్వదేశీ హస్తకళల ఉత్పత్తులు కొనుగోలు చేసి చేతి వృత్తి కళాకారులను ప్రోత్సహించాలని కోరారు.



ఎగ్జిబిషన్‌లో కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

మూసాపేట: భరత్ నగర్ కాలనీలోని పలు రెస్టారెంట్లలో గురువారం ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేశారు. కాలనీలోని పలు రెస్టారెంట్‌లలో మూసాపేట ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పవన్ నేతృత్వంలో తనిఖీలు జరిగాయి. అపరిశుభ్రమైన వంటగది, బొద్దింకలు కనిపించాయి. ఆహార వస్తువులను కవర్ చేయకపోవటం, సరిగ్గా లేబుల్ చేయకపోవడంతో పాటు మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పెస్ట్ కంట్రోల్ రికార్డులు నిర్వహించ లేదు. దీంతో నోటీసులను అందజేశారు. కృతుంగతో పాటు విక్టోరియా రెస్టారెంట్‌లలో కూడా తనిఖీలు చేసినట్లు అధికారులు తెలిపారు.

లీకేజీలతో వృథాగా తాగునీరు

- రోడ్లపై పారడంతో ప్రయాణికులకు ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు
- శాశ్వత పరిష్కారం చూపాలంటున్న స్థానికులు



బబ్బుగూడాకు వెళ్లే దారిలో వాటర్ వాల్వ్ నుంచి లీకేజీతో రోడ్డుపై ప్రవహిస్తున్న మంచినీరు

పైపులైన్ల లీకేజీలతో తాగునీరు రోడ్లపై పారుతుంది. రాజీవ్‌గాంధీ నగర్, బబ్బుగూడకు వెళ్లే దారిలో ఎక్కడ చూసినా కాలనీల్లో నీరు నిల్వడంతో ప్రయాణికులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. లీకేజీలకు సరైన మరమ్మతులు చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నీటి వృథాను అరికట్టాలని కోరుతున్నారు.

– మోతీనగర్

అల్లాపూర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ పోలీస్ స్టేషన్ ప్రహరీ కింద నగరానికి సరఫరా అయ్యే భారీ నీటి పైపులైన్ ఉంది. తరచూ వాల్ నుంచి తాగునీరు లీకేజీ అవుతుంది. దీంతో ఆ రోడ్డంతా నీరు పొంగి బురదమయంగా మారి ప్రయాణికులు, కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో తాగడానికి శీతాకాలంలో సైతం మంచినీటి కొరత ఉంది. అటువంటిది నగరం నడిబొడ్డున నగరానికి సరిపడే భారీ వాటర్ పైపులైన్ తరచూ లీకేజీ కావడంతో గ్యాలన్ల మంచి నీరు రోజుల కొద్దీ రోడ్డు పాలవుతున్నాయి. సంబంధిత అధికారులు నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారు. లీకేజీ కాకుండా శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అదే విధంగా మూసాపేట బబ్బుగూడాకు వెళ్లే దారిలో వాటర్ వాల్వ్ లీకై ఆ ప్రాంతమంతా నీటితో నిండిపోయింది. అసలే ఆ రోడ్డు నాలుగు కూడళ్ల మధ్యన ఉండటంతో ఎప్పుడు వాహనాలు, ప్రజల రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి లీకేజీలతో నీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



బబ్బుగూడాకు వెళ్లే దారిలో వాటర్ వాల్వ్ నుంచి లీకవుతున్న మంచినీరు



రాజీవ్‌గాంధీ నగర్ పోలీస్‌స్టేషన్ ప్రహరీ కింద ఉన్న వాటర్ పైపులైన్ నుంచి ..

సర్వేతో వెనుకబడిన వర్గాలకు లబ్ధి

అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తా

దుండిగల్: కుల గణన సర్వేతో వెనుకబడిన కులాల ప్రజలకు లబ్ధి చేకూరనుందని అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. గురువారం మున్సిపల్ పరిధి బహదూర్‌పల్లిలో జరిగిన సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్వేలో ఇళ్ల వాసులు తమ పూర్తి వివరాలను అందజేస్తే పథకాలు లబ్ధి పొందే అవకాశముందన్నారు. సిబ్బంది పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే పూర్తి చేసిన ఇళ్లకు స్టిక్కర్లను అతికించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ, మేనేజర్ సునంద, సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

బైక్‌పై వెళ్తుండగా ఫిట్స్.. వ్యక్తి మృతి

దుండిగల్: బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తికి ఫిట్స్ రావడంతో కిందపడి మృతి చెందాడు. ఈ ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. బాచుపల్లి క్రాంతినగర్ కాలనీకి చెందిన అలుగుపల్లి ఉపేందర్ రెడ్డి (55) స్థానికంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలో సూపర్ వైజర్‌గా పని చేస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో బహదూర్‌పల్లి నుంచి గండిమైసమ్మ చౌరస్తా వైపు తన ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో వేదిక ఫంక్షన్ హాల్ సమీపంలో అతడికి ఫిట్స్ రావడంతో బండిపై నుంచి కింద పడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు అంబులెన్స్‌లో సూరారంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

లోటుపాట్ల సవరణకు ఎలక్షన్ కమిషన్ చర్యలు

జిల్లా ఎన్నికల పరిశీలకుడు రహమ్మత్ అలీ

సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యతనిచ్చే దిశగా స్వచ్ఛమైన, పవిత్రమైన ఎన్నికలను నిర్వహించేందుకు జాతీయ ఎలక్షన్ కమిషన్ గత అనుభవాలతో ఎప్పటికప్పుడు నూతన మార్గదర్శకాలను రూపొందిస్తోందని మేడ్చల్ జిల్లా ఎన్నికల పరిశీలకుడు రహ్మత్ అలీ అన్నారు. గురువారం కలెక్టరేట్ వీసీ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో జరిగిన లోటుపాట్లను, చిన్న, చిన్న అంశాలను కూడా దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో స్వచ్ఛమైన, పవిత్రమైన ఎన్నికలను నిర్వహించేందుకు జాతీయ ఎన్నికల కమిషన్ అవసరమైన మార్గదర్శకాలను రూపొందిస్తూ ఎప్పటికప్పుడు సవరిస్తూ ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని ఎన్నికల పరిశీలకుడు అలీ అన్నారు. జిల్లాలో 2,435 పోలింగ్ బూత్‌లు ఉన్నప్పటికీ ఓటింగ్ శాతం తక్కువగా ఉందని, దీన్ని పెంచాలన్నారు. జిల్లా యంత్రాంగంతోపాటు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు సమన్వయంతో కృషి చేస్తే తప్పకుండా ఓటింగ్ శాతం పెరుగుతుందని పేర్కొన్నారు. ఓటరు ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియను తీవ్రంగా పరిగణించి సవరణలు, డెత్ కేసులను ఎప్పటికప్పుడు సవరించేలా సంబంధిత ఫారాలైన 6, 6ఎ, 7ఎ, 8లలో నమోదు చేసుకునేలా బీఎల్ఎలు, బీఎల్‌వోలు ప్రజలకు తెలియజేసి ఓటరు జాబితాను అప్‌డేట్ చేయాలన్నారు. సవరణ జాబితాలో పెండింగ్‌లో ఉన్న 6,642 నమోదులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని సూచించారు. ఈ ఆర్‌ఓలు, పార్టీ ప్రతినిధులు, బీఎల్‌ఓలు, బీఎల్ఎలు బూతు, గ్రామీణ, మండల స్థాయిల్లో క్రమం తప్పకుండా సమావేశాలను ఏర్పాటు చేసి ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలన్నారు. మహిళా ఓటర్ల శాతాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల ప్రతినిధులు వారి వారి సలహాలను, సూచనలను ఇవ్వాలని పరిశీలకులు కోరారు.

ఓటుహక్కు నమోదులో సమస్యలు

జిల్లా కలెక్టరు గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలోని 60 శాతం ప్రాంతాలు జీహెచ్‌ఎంసీ పరిధిలో ఉన్నాయని, గ్రామీణ స్థాయిలో ఓటింగ్ శాతం తగ్గుతోందన్నారు. ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలోని సమస్యను ఎలక్షన్ కమిషన్ వారు మాత్రమే సవరించగలరని తెలిపారు. జాబితాలో సవరణలను సకాలంలో పూర్తి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేవారికి సాఫ్ట్‌వేర్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, చాలా సమయం కేటాయించినప్పటికీ రిజిస్ట్రేషన్ కావడం లేదని తెలిపారు. బీఎల్‌ఓల రెమ్యూనరేషన్ పెంచాలని సూచించారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు ఓటు హక్కు నమోదు ప్రక్రియలో చాలా సమస్యలు తలెత్తుతున్నాయని, వాటిని ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకుపోవాలని పరిశీలకులను కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల పరిశీలకుడు

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

సైబరాబాద్ సీపీ అవినాష్‌మహంతి

రాయదుర్గం: కేన్సర్ అనేది తీవ్ర ఆరోగ్య సమస్య అని సైబరాబాద్ కమిషనర్, ఎస్‌సీఎస్‌సీ చైర్మన్ అవినాష్ మహంతి పేర్కొన్నారు. గురువారం సైబరాబాద్ కమిషనరేట్‌లో సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్(ఎస్‌సీఎస్‌సీ), గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్, ఎన్‌సీడీ స్క్రీనింగ్ బస్ ద్వారా గ్రేస్ క్యాన్సర్ ఫౌండేసన్ గ్లోబల్ సీఈఓ డాక్టర్ సుంకవల్లి చినబాబు, డాక్టర్ ప్రమీలారాణి, వైద్య బృందం సంయుక్త ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేన్సర్‌ను ముందుగా గుర్తిస్తే సకాలంలో చికిత్స తీసుకుని తగ్గించుకోవచ్చన్నారు.పోలీసులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ గ్లోబల్ సీఈఓ డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి మాట్లాడుతూ ప్రతి యేటా భారతదేశంలో రెండు మిలియన్ కేన్సర్ కేసులు నమోదు అవుతున్నాయన్నారు. కార్యక్రమంలోసైబరాబాద్ జాయింట్ కమిషనర్ డి జోయల్ డేవిస్, ఎస్‌సీఎస్‌సీ సెక్రెటరీ జనరల్ రమేష్ కాజా, ఏడీసీపీలు రవిచందన్ రెడ్డి, షమీర్, ఏసీపీ గంగారామ్, ఎస్‌సీఎస్‌సీ అసోసియేట్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్, హెల్త్ ప్రోగ్రామ్ మేనేజర్ ప్రవీణ్ ఉమ్మాడి,ఎస్‌సీఎస్‌సీ విమెన్స్ ఫోరమ్ మెంబర్ రిలేషన్స్ మేనేజర్ లలిత, సీటీసీ డాక్టర్ డాక్టర్ సరిత, ఫౌండేషన్ సలహాదారు గారపాటిప్రసాద్, వ్యవస్థాపక ట్రస్టీ డాక్టర్ ప్రమీలారాణి, సైకియాట్రిస్ట్ డాక్టర్ దీప్తి,డాక్టర్ సురి, 35 మంది వైద్య బృందం, బీఎస్ రాజేష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆల్విన్‌కాలనీ: విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఆర్‌పీ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు ఆర్‌పీ కాలనీ, దీనబంధు కాలనీ, రామకృష్ణ నగర్, హనుమాన్ నగర్, ప్రగతి నగర్‌లలో, 11 కేవీ చిత్తారమ్మ ఆలయం ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సప్తగిరి కాలనీ, భాష్యం స్కూల్ ప్రాంతం, 11 కేవీ. అరుణ సొసైటీ ఫీడర్ పరిధిలో ఉదయం విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు.

బాలుడిని పరామర్శించిన కార్పొరేటర్



బాలుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న కార్పొరేటర్ సబిహాబేగం

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాణా ప్రతాప్ నగర్‌లో కుక్క కాటుకు గురైన బాలుడిని గురువారం కార్పొరేటర్ సబిహా బేగం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. కుక్క కాటుతో మరోసారి ప్రమాదం జరుగకుండా చర్యలు తీసుకోవాలని వెటర్నరీ అధికారికి కార్పొరేటర్ ఫోన్ చేసి సూచించారు. అదే విధంగా పరిసర ప్రాంతాల్లో ఉన్న కుక్కలను వెంటనే తరలించాలన్నారు. కార్యక్రమంలో మాధవ చారి, వెంకటేష్, జ్ఞానేశ్వర్, శివ, రజాక్, లింగం, బాలయ్య, యోగి రాజు, అమీర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న బండి రమేష్ తదితరులు

కూకట్‌పల్లి: మూసాపేటకు చెందిన ఎం నూకరాజుకు రూ.18500, పి. ఇందుకు రూ.24,500ల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. ఆ చెక్కులను గురువారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ లబ్ధిదారులకు అందజేశారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, అస్లాం, అరుణ్, అశోక్ పాల్గొన్నారు.

పుస్తె మెట్టెలు అందజేత



పుస్తెమెట్టెలు అందజేస్తున్న ప్రతినిధులు

మూసాపేట: రాష్ట్ర మున్నూరు కాపు మహా సభ ఆధ్వర్యంలో తోట రఘునాథ్‌రావు మూసాపేట నివాసి కీర్తిశేషులు ముత్యాల చంద్రశేఖర్ కుమార్తె మాధురికి పుస్తె మెట్టెలను గురువారం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వర్‌రావు, పుస్తె, మెట్టెల కమిటీ మెంబర్ రవీందర్, సప్పిడి శ్రీనివాస్‌రావు, గోపాల రాధాకృష్ణ, కొమ్ము శ్రీనివాసులు, బొశెట్టి దయానంద, ఆనంద, మూసాపేట మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి జిల్లా జీత్‌రావు, ముత్యాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తిరిగి.. స్టిక్కర్ అంటించి..

సమగ్ర సర్వేలో పాల్గొన్న ఎన్యుమరేటర్లు, ఇతర సిబ్బంది



మోతీనగర్ శంకరమఠం సమీపంలో ఓ ఇంటికి స్టిక్కర్ అంటిస్తున్న ఎన్యుమరేటర్

మూసాపేట: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మూసాపేట సర్కిల్ పరిధిలో 879 మంది ఎన్యుమరేటర్లు పని చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గురువారం రెండవ రోజు కూడా సర్వే నిర్వహించారు. మూసాపేట డివిజన్‌లో 128 మంది ఎన్యుమరేటర్లు రెండు రోజులుగా 6 వేల ఇళ్లకు స్టిక్కర్లు అంటించారు. బాలాజీనగర్ డివిజన్‌లో 121 మంది ఎన్యుమరేటర్లు 5 వేల ఇళ్లకు, ఫతేనగర్ డివిజన్‌లో 126 మంది ఎన్యుమరేటర్లు సుమారు 4 వేల ఇళ్లకు స్టిక్కర్లు అంటించారు. ఫతేనగర్ డివిజన్‌లో అధికంగా కంపెనీలు, కమర్షియల్ ఉండటంతో సుమారు 4 వేల ఇళ్లకు స్టిక్కర్లు అంటించటం పూర్తి చేశారు. ఇంటింటికీ స్టిక్కర్లు అంటించి వారికి మరో రెండు రోజుల్లో పూర్తి సర్వే చేసేందుకు వస్తామని, అందుకు కావాల్సిన పత్రాలను దగ్గర ఉంచుకోవాలని సూచించారు.

అల్లాపూర్, మూసాపేట డివిజన్‌లో....

మోతీనగర్: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా అల్లాపూర్, మూసాపేట డివిజన్‌లలోని పలు బస్తీ కాలనీల్లో ఎన్యుమరేటర్లు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందజేసిన స్టిక్కర్లను అంటించారు. అల్లాపూర్ డివిజన్‌లో 282 మంది రెండు రోజుల నుంచి సుమారు 7,500 ఇళ్లకు స్టిక్కర్లు అంటించినట్లు వార్డు ఇన్‌చార్జి రంజిత్ తెలిపారు. అదే విధంగా మూసాపేట డివిజన్‌లో 128 మంది ఎన్యుమరేటర్లు 6 వేల ఇళ్లకు స్టిక్కర్లను అంటించారని కులగణన సర్వే అధికారిణి వర్షిణి తెలిపారు.



అల్లాపూర్ డివిజన్ వివేకానందనగర్‌లో స్టిక్కర్ అంటిస్తున్న ఎన్యుమరేటర్



బాలాజీనగర్ డివిజన్ ప్రగతి నగర్‌లో వివరాలు నమోదు చేస్తున్న సిబ్బంది